**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది : 17.03.2017**

## <u>పోలీసు వారు స్వాధీనపరుచుకున్న ఆచూకీ తెలియని వాహనాల వేలం</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ లోని వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో స్వాధీనపరచుకోబడిన ఆచూకీ తెలియని సుమారు 49 మోటారు వాహనాలు (44 టూవీలర్స్ 5 కార్లు) ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోగల తహశిల్దారు వారి మరియు కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం వేలం వేయుటకు నిర్ణయించడంమైనది.

కావున సదరు వేలంపాటను ది.22.03.2017న ఉదయం 10.00 గంటల నుండి బందర్‌రోడ్డు సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ గ్రౌండ్స్ (పోలీస్ పరేడ్ గ్రౌండ్స్)లో నిర్వహించబడును.

సదరు వేలం పాటనందు పాల్గొనదలచినవారు ది.18.03.2017 నుండి ది.21.03.2017వ తేదీలలో ముందుగా రూ.1,000/-డిపాజిట్‌ను నగదు రూపమున పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఉన్న హెడ్‌క్వార్టర్స్ ఏసిపి కార్యాలయం నందు చెల్లించి తగు రసీదు పొంది వేలం పాట నందు పాల్గొనవలెను. ఈ సొమ్ము వేలం పాట అనంతరము తిరిగి చెల్లించబడును.

వేలం పాటలో వాహనమును పొందినవారు వెంటనే దానికి సంబంధించిన సొమ్మును నగదు రూపంలో చెల్లించి పాడుకున్న వాహనమును స్వాధీనపర్చుకొనవలెను.

వేలం పాటలో స్క్రాప్ వాహనములను కొన్నవారు స్క్రాప్ నిమిత్తం మాత్రమే వినియోగించవలెను. మరి ఏ ఇతర కారణములకు వాహనములను వినియోగించరాదు, అట్లు వినియోగించిన యెడల పోలీసు వారు తీసుకొను చర్యలకు బాధ్యులగుదురు.

వేలం పాటలో రోడ్డువర్తి వాహనములను కొన్నవారు రోడ్డుట్రాన్స్‌పోర్టు అధికారుల అనుమతితొ సదరు వాహనాలను వినియోగించుకోవచ్చును.

వేలం పాటకు సంబంధించిన పూర్తి వివరాలకు ఈ క్రింది తెలియజేసిన ఫోన్ నెంబర్లను సంప్రదించాలని తెలియజేస్తున్నాము.

1) శ్రీ కె.కోటేశ్వరరావు, ఏ.సి.పి. హెడ్‌క్వార్టర్స్ - 9440796481
2) శ్రీ కె.వెంకటరత్నం, ఏ.సి.పి. సి.సి.ఆర్.బి. - 9490619467

-- xx --